నాలుగు భాషల్లో 'పైలాన్'

మియాపూర్ మెట్రోరైలు స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన 'పైలాన్'లో నాలుగు భాషలు చేర్చారు. నాలుగువైపులా తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషలున్నాయి. మూడు కారిడార్ల ప్రతిబింబంలా పైలాన్‌ను రూపొందించారు. పైలాన్ శిలాఫలకంపై ప్రధాని మోడీ, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి కెసిఆర్ పేర్లున్నాయి. మెట్రోరైలు ప్రయాణం బుధవారం ఉదయం 6 గంటల నుంచి నగర ప్రజలకు అందుబాటులోకి రానుంది. రోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సర్వీసులు నడుపుతారు. మొత్తం 18 రైళ్ల పట్టాలపై పరుగులు తీయనున్నాయి. ప్రతి 15 నిముషాలకు ఓ రైలు అందుబాటులో ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

మెట్రో పైలాన్
హైదరాబాద్ మెట్రో రైల్ ప్రారంభోత్సవ సూచికగా మియాపూర్ స్టేషన్ వద్ద పైలాన్ ఆవిష్కరిస్తున్న ప్రధాని మంత్రి మోడీ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఐటి శాఖామంత్రి కెటిఆర్

మొదటి బండికి మహిళా డ్రైవర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత స్థాయి పదవుల్లో ఉన్న వారి వాహనాలను డ్రైవ్ చేయడమంటే అషామాషీ కాదు. అత్యున్నత స్థాయి వృత్తి నైపుణ్యంతో పాటు, పరిస్థితులకు తగ్గట్టుగా ఎప్పటికప్పుడు స్పందించే మానసిక స్థిరత్వమూ కావాలి. తీవ్ర స్థాయిలో ఒత్తిడిని తట్టుకోగలగాలి. అందుకే, ఎన్నో పరీక్షల తరువాతే ఆ తరహా విఐపీల వాహనాలకు డ్రైవర్లను ఎంపిక చేస్తారు. ఇటువంటి క్లిష్టతరమైన బాధ్యతను హైదరాబాద్ మెట్రో రైలులో ఒక మహిళ అవలీలగా నిర్వహించింది. మెట్రో రైలును ప్రారంభించిన తరువాత మియాపూర్ నుండి కూకట్‌పల్లి వరకు, తిరిగి కూకట్‌పల్లి నుండి మియాపూర్ వరకు ప్రధాన మంత్రి ఆ రైలులోనే ఆయన ప్రయాణం చేశారు. ప్రధాని ప్రయాణం చేసిన ఈ రైలును సుప్రియా సునమ్ అనే మహిళ నడిపారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన సుప్రియా కొన్ని సంవత్సరాలుగా మెట్రో రైలు డ్రైవింగ్ విభాగంలో పనిచేస్తున్నారు. ఆమెతో పాటు, మరో ముగ్గురు మహిళా డ్రైవర్లు కూడా హైదరాబాద్ మెట్రో రైలులో విధులు నిర్వహిస్తున్నారు. అన్ని పరీక్షల తరువాత ఆ అవకాశం సుప్రియాకు లభించింది.

ఉద్వేగానికి గురయ్యా ...

'ప్రధాని, ముఖ్యమంత్రి వంటి వివిఐపీలు ఉన్న రైలును నడుపుతున్న సమయంలో తీవ్ర ఉద్వేగానిని గురయ్యా' అని సుప్రియా చెప్పారు. రైలు ప్రయాణం ముగిసిన తరువాత కొందరు మీడియా ప్రతినిధులు ఆమెను పలుకరించారు. 'ఉద్వేగానికి గురయ్యా... అయితే బాధ్యతను గుర్తుకు తెచ్చుకుని డ్రైవింగ్ మీదే దృష్టి కేంద్రీకరించే' అని ఆమె అన్నారు. సవాళ్లతో కూడిన విధులు నిర్వహించ డానికి తాను ఇష్టపడతానని చెప్పారు.

సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాల అభివృద్ధి

ప్రధాని మోడీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి అన్ని రాష్ట్రాలనూ అభివృద్ధి చేస్తామని ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. దేశంలోని ఏ రాష్ట్రం కూడా అభివృద్ధిలో వెనకపడవద్దన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలుంటాయని, ఆ తరువాత అభివృద్ధిలో అందరినీ కలుపుకొని పోతామన్నారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్ని పాలించడానికి అవకాశం రాకున్నా.. ఆయా రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. మెట్రో రైలు, ప్రపంచ పారిశ్రామిక వేత్తల సదస్సుల్ని ప్రారంభించడానికి మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆయనకు బేగంపేట విమానాశ్రయంలో బిజెపి నేతలు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పార్టీ శ్రేణుల్ని ఉద్దేశించి మోడీ మాట్లాడారు. హైదరా బాద్ నగరంలో జరుగుతున్న ప్రపంచ పారిశ్రా మిక వేత్తల సదస్సులో పాల్గొడానికి రావడం తన అదృష్టమ న్నారు. ప్రపంచం మొత్తం హైదరా బాద్‌వైపు చూస్తోందన్నారు. బిజెపి కార్యకర్తల వల్లే బిజెపి అతిపెద్ద పార్టీగా ఎదిగిందన్నారు. తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన తెలుగులోనే ముగించారు.

మోడీకి స్వాగతం పలికిన గవర్నర్, సిఎం, బిజెపి నేతలు

మెట్రోరైలు ప్రారంభోత్సవానికి హైదరాబాద్ వచ్చిన ప్రధాని నరేంద్రమోడీకి మంగళవారం ఘన స్వాగతం లభించింది. ఢిల్లీ నుంచి వాయుసేన విమానంలో మధ్యాహ్నం 1.30 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, స్పీకర్ మధుసూధనాచారి, శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్ఛాలిచ్చి ఘన స్వాగతం పలికారు. మంత్రు ల్ని సిఎం కెసిఆర్ ప్రధానికి పరిచయం చేశారు. బిజెపి రాష్ట్ర శాఖ నేతలు డాక్టర్ కె లక్ష్మణ్, కిషన్ రెడ్డితో పాటు కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు తదితరులు ప్రధానికి శాలువా కప్పి స్వాగతం పలి కారు. విమానాశ్రయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక నుంచి మోడీ ప్రసంగించారు. అనం తరం గవర్నర్ నరసింహన్, సిఎం కెసిఆర్, బిజెపి నేతలు లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, సిఎస్ ఎస్‌పి సింగ్‌తో కలిసి ఎయిర్ ఫోర్స్‌కు చెందిన మూడు హెలీకా ప్టర్లలో మధ్యాహ్నం 1.55 గంటల సమయంలో మియాపూర్ మెట్రో స్టేషన్‌కు బయలుదేరి వెళ్ళారు. ప్రధాని పర్యటన సందర్భంగా బేగంపేట, మియాపూర్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

మోడీ ప్రసంగం తెలుగులో...

'సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు. హైదరాబాద్‌కు రావడం చాలా ఆనందంగా ఉంది. ఇది అద్భుతమైన నగరం. హైదరాబాద్ అంటే నాకు సర్దార్ వల్లభాయ్ పటేల్ గుర్తొస్తారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో కలిపిన ఆయనకు ఈ వీరభూమి నుంచి ప్రణామాలు చేస్తున్నాను. తెలంగాణా విమోచనంలో ప్రాణాలర్పించిన అమరులకు జోహార్లు. 4 కోట్ల తెలంగాణా ప్రజలకు అభినందనలు. తెలంగాణా అభివద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది"

మెట్రో పరుగులు

మొదటి పేజీ తరువాయి

అడుగుపెట్టారు. మియాపూర్ - కూకట్‌పల్లి మధ్య 16 కిలోమీటర్లు ప్రయాణం చేశారు. ప్రధానితో పాటు సిఎం కెసిఆర్, గవర్నర్, ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మంత్రి కెటిఆర్, ఉన్నతాధికారులు, ఎల్అండ్‌టి అధికారులు మెట్రోలో ప్రయాణించారు. మంత్రి కెటిఆర్, ఎల్అండ్‌టి అధికారులు హైదరాబాద్ మెట్రో ప్రాధాన్యతల్ని ప్రధానికి వివరించారు. ఆ తరువాత మోడీ హెలీకాప్టర్‌లో హైటెక్స్‌కు చేరుకున్నారు. అంతకుముందు హైదరాబాద్ మెట్రో ప్రత్యేకతలతో ఎల్అండ్‌టి రూపొందించిన ఎవిని ప్రధాని తిలకించారు. అనంతరం 'టి సవారీ' యాప్‌ను ఆవిష్కరించారు.

సదస్సుకు హాజరైన బ్రహ్మణి, ఉపాసన, మంచు లక్ష్మి

ఇవాంకకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె, ఆయన సలహాదారు ఇవాంక మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. దుబాయ్‌కి చెందిన ఎతిహాద్ ఎయిర్‌లైన్స్ ఈవై 245 విమానంలో ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సు (జిఇఎస్)కు హాజరయ్యే యుఎస్ ప్రతినిధులతో కలిసి ఆమె హైదరాబాద్ వచ్చారు. విమానం దిగి అక్కడ నుంచి యుఎస్ ఎంబసీ వాహనాల్లో ఎయిర్‌పోర్టు వివిఐపి లాంజ్ వద్దకు వచ్చారు. అక్కడ ఇవాంకకు యుఎస్‌లో భారత రాయబారి నవ్‌తేజ్ సింగ్ శర్న, భారత్‌లో అమెరికా రాయబారి కెన్నత్ ఐ జుస్టర్, తెలంగాణ ప్రభుత్వం తరపున పరిశ్రమలు, ఐటి శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్, అడిషినల్ డిజి అంజనీ కుమార్, సీనియర్ ఐపిఎస్ అధికారులు షికా గోయల్, స్వాతిలక్రా, ప్రొటోకాల్ డైరెక్టర్ అరవింద్ సింగ్, అమెరికా ఎంబసీ అధికారులు, ఆర్‌జిఐ ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఒక్కో అధికారి వద్దకు వెళ్లి ఇవాంక కరచాలనం చేశారు. అనంతరం వివిఐపి లాంజ్‌లో కాసేపు సేదతీరి ట్రైడెంట్ హోటల్‌కు వెళ్లారు. ఆమెతో పాటు యుఎస్ అధికారులు, ప్రతినిధులు, యుఎస్ ఎంబసీకి చెందిన మూడు వాహనాల్లో బయల్దేరారు. అమెరికా సీక్రెట్ సర్వీస్ అధికారులు, భద్రతా సిబ్బంది, స్థానిక పోలీసులు మొత్తం 27 వాహనాల కాన్వాయ్‌తో ఇవాంక బసచేసే ట్రైడెంట్ హోటల్‌కు 4 గంటలకు చేరుకున్నారు.

ట్రాఫిక్ ఆంక్షలతో చిరు వ్యాపారులకు నష్టాలు

పోలీసులు విధించిన ట్రాఫిక్ ఆంక్షల కారణంగా ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌లోని చిరు వ్యాపారుల పరిస్థితి 'ఎంకి పెళ్లి..సుబ్బి చావు'కు వచ్చినట్టుగా మారింది. హైటెక్స్, మియాపూర్‌తో పాటు నగరంలో పలు చోట్ల పోలీసులు ట్రాఫిక్ ఆంక్షల్ని విధించారు. మంగళ, బుధవారాలు పలు ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమల్లో ఉన్న నేపథ్యంలో వాహనాలను దారి మళ్లించారు.

అయితే కొన్ని ప్రాంతాల్లో అప్రకటితంగా ఆంక్షల్ని అమలు చేశారు. ఈ కారణంగా ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాలను మూసి వేయించారు. దీంతో రోజువారీగా వ్యాపారం నిర్వహించుకుంటేనే జీవనం గడిచే చిరు వ్యాపారు లకు నష్టం కలిగింది. ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడి కుమార్తె ఇవాంకా ట్రంప్ నగరంలో పర్యటిస్తున్నందున భద్రతా కారణాల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షల్ని విధించారు. పోలీసులు, ట్రాఫిక్ పోలీసుల సమన్వయ లోపంతో.. కొన్ని చోట్ల వాహనదారులు ఇబ్బందులెదుర్కొన్నారు. ఒక చోట ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో వేరే రూట్లో వెళ్లినా.. వాహనదారులకు ఇబ్బందులు తప్పలేదు.

ఫలక్‌నుమా పరిసరాల్లో..

ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగిన విందుకు ప్రధాని మోడీ, ఇవాంకా ట్రంప్, గవర్నర్ ఈఎస్-ఎల్ నరసింహన్, ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చాంద్రాయణ గుట్ట, బండ్లగూడ, ఫలక్‌నుమా రహదారుల్ని పూర్తిగా మూసేశారు. ఫ్లై ఓవర్లపై రాకపోకలు నిలిపేశారు. అతిథులు తిరిగి వెళ్లిపోయేవరకూ ఆంక్షల్ని అమలు చేశారు.

జిఇఎస్‌కు హాజరైన అతిథులు, ప్రతినిధులు

ఇవాంకా.. మెట్రో మెరుపులు

- ఇవాంక ట్రంప్ విమానాశ్రయానికి చేరుకునేందుకు గంట ముందే శంషాబాద్-మియాపూర్ రూట్లో పోలీసులు ట్రయిల్ రన్ నిర్వహించారు.
- ఎయిర్‌పోర్టు వివిఐపి లాంజ్ వద్ద ఇవాంకకు యుఎస్‌లో భారత రాయబారి నవతేజ్ సింగ్ శర్న, భారత్‌లో అమెరికా రాయబారి కెన్నిత్ ఐ జుస్టర్, తెలంగాణ ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.
- 27 వాహనాల కాన్వాయ్‌తో ఇవాంక ట్రైడెంట్ హోటల్ చేరుకున్నారు.
- ఇవాంకతో వచ్చిన అమెరికా ప్రతినిధులు ప్రత్యేక బస్‌లో హోటళ్ళకు వెళ్లారు.
- శంషాబాద్ - మైండ్‌స్పేస్ మార్గంలో తెల్లవారుజాము 3.50గంటల వరకు ట్రాఫిక్ అనుమతించలేదు.
- ట్రైడెంట్, వెస్టిన్‌తో పాటు విదేశీ అతిథులు బస చేసిన ఫైవ్‌స్టార్ హోటళ్ళ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.
- ట్రైడెంట్ హోటల్ మూడో అంతస్తులో ఇవాంక కోసం ప్రత్యేక లాంజ్ ఏర్పాటు చేశారు.
- ఇవాంక ప్రయాణించే రోడ్డు మార్గంలో ట్రాఫిక్‌ను అనుమతించలేదు.
- ఇవాంక, మోడీ పర్యటన నేపథ్యంలో 10,400 మంది పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారు.
- ప్రధానికి స్వాగతం పలికేందుకు అనుకున్న సమయానికి 20 నిమిషాల మందే సిఎం కెసిఆర్, గవర్నర్ నరసింహన్, మంత్రులు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు.
- బేగంపేట విమానాశ్రయం నుంచి మోడీ, కెసిఆర్, గవర్నర్ నరసింహన్ ఒక హెలికాప్టర్‌లోను. సిఎస్, బిజెపి నేతలు లక్ష్మణ్, కిషన్ రెడ్డి,ఎస్‌పిజి అధికారులు మరో రెండు హెలికాప్టర్లలో 2.10 గంటలకు మియాపూర్ వెళ్లారు.
- మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద హెలిప్యాడ్ నుంచి మోడీ, నరసింహన్ ఒకే వాహనంలో మెట్రో పైలాన్ వద్దకు చేరుకున్నారు.అదే వాహనంలో కెసిఆర్ ఎక్కేందుకు ప్రయత్నించినా ఎస్‌పిజి అంగీకరించలేదు.
- మధ్యాహ్నం 2.18గంటలకు మోడీ మెట్రో పైలాన్ ఆవిష్కరించారు. 2.20 గంటలకు మియాపూర్ మెట్రో స్టేషన్ ప్రారంభించారు. దూరంగా ఉన్న కెటిఆర్‌ను పక్కకు పిలుచుకుని మోడీ రిబ్బన్ కట్ చేశారు.
- మియాపూర్ స్టేషన్ నుంచి కూకట్‌పల్లి వరకు మోడీ మెట్రో రైలులో ప్రయాణించారు. ఆయనవెంట కెసిఆర్, నరసింహన్, కేంద్రమంత్రి హరిదీప్‌సింగ్ పూరి, ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, కెటిఆర్, సీఎస్,ఎల్అండ్‌టి అధికారులు ఉన్నారు.
- ప్రధాని ప్రయాణించిన మెట్రోరైలును నిజామాబాద్ జిల్లాకు చెందిన టీనేజ్ లేడీ లోకో పైలెట్ సుప్రియా సనం ఆపరేట్ చేశారు.
- మియాపూర్ మెట్రో స్టేషన్‌కు పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు, స్థానిక ప్రజలు చేరుకున్నారు. వారికి మోడీ అభివాదం చేశారు.
- ఉదయం నుంచి కెటిఆర్ మియాపూర్‌లోనే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.
- మోడీ టూర్‌లో సిఎం కెసిఆర్ నామమాత్రంగానే కనిపించారు. కెటిఆర్‌తోనే మోడీ ఎక్కువ సమయం మాట్లాడారు.
- జిఇఎస్ ప్రధాన ఆడిటోరియంలో 'మిత్రా' రోబోట్ ప్రధాని మోడి, ఇవాంకాలకు స్వాగతం పలికింది. "హయ్ మోడి, హలో ఇవాంకా యుఆర్ వెల్‌కమ్" అని రోబో పలికింది.
- జిఇఎస్ ప్రారంభోత్సవానికి హెరిటేజ్ ఎండి నారా బ్రాహ్మణి, అపోలో డైరెక్టర్ ఉపాసన కొణిదల, మంచు లక్ష్మి, తదితర వుమెన్ ఎంటర్‌పెన్యూర్స్ హాజరయ్యారు.
- కెసిఆర్ స్వాగతోపన్యాసం తర్వాత మోడీ, ఇవాంక సంయుక్తంగా సదస్సును ప్రారంభించి ప్రసంగించారు.
- మోడీ, కెసిఆర్, నరసింహన్, కేంద్ర మంత్రులు, వ్యాపార దిగ్గజాలతో కలిసి ఇవాంకా డిన్నర్ చేశారు.
- ప్యాలెస్ రూట్లో దుకాణాలను పోలీసులు మూసివేయించారు.
- ప్యాలెస్‌లో ఇవాంకా ఫొటోలు దిగారు.

'మిత్రా' రోబోట్ వద్ద మోడి, ఇవాంకా

ఇవాంకాకు పాతబస్తీ గాజులు

హైదరాబాద్: ప్రపంచ పారిశ్రామిక వేత్తల సదస్సులో పాల్గొనడానికి హైదరాబాద్‌కు వచ్చిన అమెరికా అధ్యక్షుడి కూతురు, వైట్ హౌస్ సలహాదారు ఇవాంకా ట్రంప్ బుధవారం పాతబస్తీలోని చార్మినార్‌ను సందర్శించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. చార్మినార్ సందర్శనకు వచ్చే ఇవాంకా అక్కడే ఉన్న లాడ్ బజార్‌లో గాజులు కూడా కొనుగోలు చేసే అవకాశమున్నట్లు వార్తలు రావడంతో అక్కడి గాజుల తయారీదారులు వారి సృజనాత్మకతకు పదును పెట్టారు. ఇవాంకా కోసం ప్రత్యేకంగా గాజులు తయారు చేశారు. భారత్, అమెరికా జెండాల రంగులతో గాజులను రూపొందించారు. ఇంకా ఆ గాజులపై ఇవాంకా పేరును కూడా వేశారు. ఈ గాజుల సెట్ చేయడానికి 45 రోజులు పట్టిందని, ఇవాంకా లాడ్ బజారుకు వస్తే ఈ గాజులను బహుకరిస్తామని వ్యాపారి మహ్మద్ అన్వర్ తెలిపారు.

ఘుమ ఘుమలకు ఇవాంకా ఫిదా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అమెరికా అధ్యక్ష సలహాదారు ఇవాంకా ట్రంప్, జిఇఎస్‌కు హాజరైన ప్రతినిధుల గౌరవార్ధం ప్రధాని మోడీ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో మంగళవారం రాత్రి ప్రత్యేక విందు ఇచ్చారు. సుమారు రెండు వేల మంది అతిథులు హాజరయ్యారు. 25 బెంజ్ బస్సు ల్లో ప్రత్యేక భద్రత నడుమ విదేశీ ప్రతినిధులు ఫలక్‌నుమాకు వచ్చారు. రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో యుఎస్ యంబసీ అధికారులతో కలిసి ఇవాంకా ప్యాలెస్‌కు చేరుకున్నారు. విద్యుత్ వెలుగుల కాంతిలో మెరిసిపోతున్న ఫలక్‌నుమా ప్యాలెస్ ఆర్కిటెక్చర్‌కు ఇవాంక అబ్బుర పడ్డారు. అక్కడ నుంచి లెవల్ వన్‌లో డైనింగ్‌హాల్‌కు చేరుకుని 101 మంది డైనింగ్‌చేసే అతిపెద్ద టేబుల్‌పై ఘుమఘుమలాడే వంటకాలను ఇవాంకా రుచి చూశారు. ప్రధాని,కెసిఆర్,గవర్నర్, కేంద్ర మంత్రులు, ఎయిర్‌టెల్ మిట్టల్, టాటా సిఇవో చంద్రశేఖర్, టోనీ బ్లెయిర్ సతీమణి చెర్రీ బ్లెయిర్, రిలయన్స్ అంబానీ, పలువురు వ్యాపార దిగ్గజాలతో కలిసి ఇవాంకా డిన్నర్ చేశారు. ప్రత్యేకమైన హైదరాబాదీ వంటకాలు, మొగలాయి, చైనీస్, నార్త్ ఇండియన్, తెలంగాణ వంటకాలు, హలీం,అన్ని రకాల రోటీలు, హైదరాబాద్ ధమ్ బిర్యానీ, షేర్ కా కూర్మా,మటన్ కోఫ్తా, మటన్ మురగ్, కద్దూ కా కీర్, డ్రై ఫ్రూట్స్ కీర్, స్వీట్లు, సలాడ్లు, కబాబ్లు, మెస్బాన్ వంటి స్పెషల్ వంటకా లను మెనూలో ఉంచారు.

ఎస్సెట్ యొక్క ఆన్‌లైన్ ఇ- వేలం అమ్మకం

ఫోనిక్స్ ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్
రిజిష్టర్డ్ కార్యాలయం: దని కార్పొరేట్ పార్క్, 5వ అంతస్తు, 158, సి.ఎస్.టి.రోడ్, కలిన శాంతాక్రూజ్ (ఇ),
ముంబాయి-400 098, ఫోన్: 022-6741 2314, ఫ్యాక్స్: 022-6741 2313.
సిఐఎన్: U67190MH2007PTC168303 ఇమెయిల్: info@phoenixarc.co.in ., వెబ్‌సైట్: www.phoenixarc.co.in

ఆన్‌లైన్ ఇ- వేలం కొరకు పబ్లిక్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్స్ 6, 7, 8 & 9తో చదివే నిబంధనల ప్రకారంగా)

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీతకు మరియు ప్రత్యేకంగా హామీదారులకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింద పేర్కొన్న ఆస్థి ఫోనిక్స్ **ట్రస్టీ ఆఫ్ ఫోనిక్స్ ట్రస్ట్ ఎఫ్‌వై17-08 (ఫోనిక్స్)** సమర్థతగా వ్యవహరించే ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్ వారికి తాకట్టుపెట్టబడింది **(ఫోనిక్స్ వైడ్ అసైన్‌మెంట్ ఎగ్రిమెంట్ తేది 17.03.2017 పేరిట ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ వారిచే అప్పగించబడింది)** వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, **2002 యొక్క రూల్స్ 6, 7, 8 & 9తో** చదివే SARFAESI చట్టం నిబంధనల ప్రకారం దిగువ వివరించిన విధంగా **"ఏది ఏ పద్ధతి" ఆధారంగా మరియు "ఆ పద్ధతిగా ఉన్న"** పరిస్థితి ప్రకారం బకాయిలు మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు వగైర వంటివి రాబట్టుకొనుటకు **"ఆన్‌లైన్ ఇ-వేలం"** పద్ధతిన విక్రయించడం **జరుగుతుంది.**

రుణగ్రహీతల పేరు	**(i) శ్రీ శ్రీనివాస ట్రేడ్ లింక్స్** ప్రాతినిధ్యం వహించే నిర్వహక భాగస్వామి, శ్రీ పందిరి సత్యనారాయణ, 11-683, C/o ఓంకార్‌నాథ్ కాటన్ గిన్నింగ్ మిల్, అమరావతి రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, 522002. అదే విధంగా: డో.నం. 4-15-73/1ఎ, 3వ లైన్, పోస్టల్ కాలనీ, అమరావతి రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-5220022. **(ii). శ్రీ పందిరి సత్యనారాయణ మరియు శ్రీ పందిరి సందీప్,** ఇద్దరు నివాసం డో.నం. 4-15-73/1ఎ, 3వ లైన్, పోస్టల్ కాలనీ, అమరావతి రోడ్, గుంటూరు సిటీ.
హామీదారుల పేరు	**శ్రీ శ్రీనివాస ట్రేడ్ లింక్స్:** (1) శ్రీ పందిరి సత్యనారాయణ, (2). శ్రీ పందిరి సందీప్, (3) శ్రీమతి పందిరి ఉమామహేశ్వరి, **శ్రీ పందిరి సత్యనారాయణ మరియు శ్రీ పందిరి సందీప్,** శ్రీమతి పందిరి ఉమామహేశ్వరి, ఇప్పుడు చనిపోయారు, ఆమె చట్టపరమైన వారసురాలి ద్వారా ప్రాతినిధ్యం వహిస్తుంది.
SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం మొత్తం బకాయిలు/సెక్యూర్డ్ అప్పు	**శ్రీ శ్రీనివాస ట్రేడ్ లింక్స్: రూ.3,12,80,809,77/- (కేవలం మూడు కోట్ల పన్నెండు లక్షల ఎనభైవేల ఎనిమిది వందల తొమ్మిది రూపాయాలు మరియు డెబ్భైఏడు పైసా)** M/s శ్రీ శ్రీనివాస ట్రేడ్ లింక్స్. యొక్క ఖాతా పరిధిలో సిసిఐఎల్‌కు సంబంధించి 01.05.2016 నుండి తదుపరి వడ్డీ సంవత్సరానికి @ 12.20% నెల వారీగా మిగిలినదానితో మరియు జరిమాన వడ్డీ @ 2% సంవత్సరానికి. **శ్రీ పందిరి సత్యనారాయణ మరియు శ్రీ పందిరి సందీప్: రూ.26,29,482.00/- (కేవలం ఇరవై ఆరు లక్షల ఇరవై తొమ్మిదివేల నాలుగువందల ఎనభైనాలుగు వందలు మరియు ఎనభై రెండు రూపాయాలు)** శ్రీ పందిరి సత్యనారాయణ & శ్రీ పందిరి సందీప్ ఖాతా పరిధిలో హౌజింగ్ లోన్‌కు సంబంధించి 22.04.2016 నుండి తదుపరి వడ్డీ సంవత్సరానికి @ 10.80% నెల వారీగా మిగిలినదానితో మరియు జరిమాన వడ్డీ @ 2% సంవత్సరానికి.
SARFAESI చట్టం, 2002 క్రింద చేసుకున్న స్వాధీనం	**భౌతికంగా**
తనిఖీ తేది	**18.12.2017 (పద్దెనిమిది డిసెంబర్ రెండువేలు మరియు పదిహేడు) (సోమవారం)-ఉ.11.00గం.ల నుండి మ.12.00 గం.ల మధ్యన**
బయానా	**రూ.10,15,000/- (కేవలం పదిలక్షల పదిహేనువేల రూపాయాలు):** బయానాను అర్‌టిజిఎస్ పద్ధతిన "ఫోనిక్స్ ట్రస్ట్ ఎఫ్‌వై-17-8", కరెంట్ అకౌంట్: 0812529164; కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్, శాఖ: బంద్రా ఈస్ట్, **ఐఎఫ్ఎస్‌సి కోడ్:** KKBK0001368 డిపాజిట్ చేయవలెను.
బిడ్ దాఖలకు తేది (ఇ-వేలం)	**08.01.2018 (ఎనిమిది జనవరి రెండువేలు మరియు పద్దెనిమిది) (సోమవారం) బ్యాంక్ సమయాలు ముగింపునకు ముందుగానే**
ముందస్తు ధర	**రూ.1,01,50,000/- (ఒక కోటి ఒక లక్ష యాభైవేల రూపాయాలు)**
బిడ్ పెంపు	**రూ.50,000/- & హెచ్చు అవును**
ఇ-వేలం తేది	**09.01.2018 (తొమ్మిది జనవరి రెండువేలు మరియు పద్దెనిమిది) మంగళవారం ఉ.11.00గం.ల నుండి 12.00 గం.ల మధ్యన**
ఇ-వేలం పద్ధతి	**ఆన్‌లైన్ ఇ-వేలం**
వేలం వేయబడే సెక్యూర్డ్ ఎస్సెట్ యొక్క వివరణ	**శ్రీమతి పందిరి ఉమా మహేశ్వరి (లేటు) హక్కుదారి:** గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గోరంట్ల గ్రామ పంచాయతీ ఏరియా, కొరిటపాడు గ్రామం డో నం.136, ఖాళీ స్థలం యొక్క విస్తరించియున్న ఎకరం 2.34 1/2 సెంట్లు మొత్తం విస్తరించియున్న ఎకరం 1.75 సెంట్లు మరియు అదేవిధంగా 507 1/2 చ.గజాలు విస్తరించి కవర్‌చేయబడి ప్లాట్ నం.4 మొత్తంలో ఉన్నటువంటి ముక్క మరియు పార్సిల్ యావత్తు హద్దులు: తూర్పు- అమరావతి రోడ్ 45 అడుగులకు దారికి విక్రయదారు ఎడమ 30 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం- కపిలవాయి, గుర ప్రసాద్ రావుకు చెందిన ప్లాట్ నం.3 స్థలం, 101.6 అడుగులు. పడమర- యక్కలూరి పుల్లరెడ్డి భూమి, 45అడుగులు. ఉత్తరం- గుండ బ్రహ్మానందరావుకు చెందిన ప్లాట్ నం.5 స్థలం, 101.6 అడుగులు.

నియమాలు మరియు నిబంధనలు:

1. SARFAESI చట్టం యొక్క నిబంధనల ప్రకారం మరియు ఆధారం ద్వారా ఆదీకృత అధికారి చేత వేలం అమ్మకం జరుగుతుంది. వేలం/బిడ్డింగ్ వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే
https://www.bankeauctions.com M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇ-వేలం కోసం ప్లాట్‌ఫారం ఏర్పాటుకు సర్వీసు ప్రొవైడర్ ఏర్పాటు చేయడం జరిగింది.
2. బిడ్ డాక్యుమెంట్ యొక్క నిబంధనలు మరియు నిబంధనల ప్రకారం, వేలం వేయబడుతుంది. వేలం వేయుటకు ఫోనిక్స్ వెబ్‌సైట్ www.phoenixarc.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్ సైట్ www.bankeauctions.com ద్వారా, సెక్యూర్డ్ ఎస్సెట్ యొక్క వివరాలు వేలం కొరకు పొందుపరచబడిన/బిడ్ ఫారాలు పొందవలెను.
3. ఇ-వేలం కొరకు బిడ్డర్లు వారి సొంత కార్యాలయాలు/వారి ఎంపిక స్థలాల నుండి ఇ-వేలం కోటింగ్/బిడ్డింగ్‌లో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని ప్రతి వేలంపాట ద్వారా స్వయంగా ఏర్పాటు చేసుకోవాలి. ఇంటర్నెట్ కనెక్షన్, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్, పవర్ వైఫల్యం మొదలైన వాటికి అధీకృత అధికారి/ఫోనిక్స్/సర్వీస్ ప్రొవైడర్ వారు బాధ్యత వహించరు.
4. వివరాలకు, సహాయం, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాగోరు బిడ్డర్లు M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వద్ద సంప్రదించవచ్చు. సంప్రదించాల్సిన నం: 91-120-4888888, +91-124-4302000, 09821690968, ఇమెయిల్ ఐడి: support@bankeauctions.com
5. వేలం వేయడానికి/బిడ్ డాక్యుమెంట్ పొంది సెక్యూర్డ్ ఎస్సెట్ వివరాలు ధృవీకరించడానికి ఫోనిక్స్ వెబ్‌సైట్: www.phoenixarc.co.in ద్వారా తెలుసుకొనవచ్చు.
6. ఎగువ పేర్కొన్న తేదీ మరియు సమయం పై ఇ-వేలం నిర్వహించబడుతుంది, పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఎస్సెట్ ""ఏది ఏ పద్ధతి" ఆధారంగా మరియు "ఆ పద్ధతిగా ఉన్న" పరిస్థితి ప్రకారంగా జరుగుతుంది.
7. ఎప్పటికప్పుడు కొనుగోలుదారులు/బిడ్డర్లు వారి పేరును నమోదు చేసుకోవాలి. https: // www.bankeauctions.com పైన పేర్కొన్న పోర్టల్ మరియు తేదీ మరియు సమయాలలో ఇ-వేలం లో పాల్గొనడానికి యూజర్ ఐడి మరియు పాస్ వర్డ్ ను ఉచితంగా పొందవచ్చు.
8. ఇ-వేలం లో పాల్గొనడానికి ఉద్దేశించిన కొనుగోలుదారుడు/ వేలం వేసేవారు, వాటాల యొక్క రిజర్వు ధరలో 10% తిరిగి చెల్లించవలసిన బయానా చెల్లింపు వివరాలను, పాన్‌కార్డ్ యొక్క కాపీలు, కంపెనీ విషయంలో బోర్డు తీర్మానాలు మరియు 08.01.2018 న లేదా ముందు అడ్రస్ ప్రూఫ్. పైన పేర్కొన్న ప్రతి అంశానికి ప్రత్యేకమైన బయానాలను వేరుగా సమర్పించాలని కాగోరు కొనుగోలుదారులు/బిడ్డర్లను కోరడమైనది.
9. ఈ పథకం ప్రకారం, అర్‌టిజిఎస్ ద్వారా ప్రతి వస్తువుకు అతడు/దాని యొక్క ఆఫర్ యొక్క 25% (బయానా తో సహా) విజయవంతమైన కొనుగోలుదారుడు/ బిడ్డర్ జమచేస్తాడు. ఫోనిక్స్ వారిచే వేలం ధృవీకరించబడవలసి ఉంటుంది, అమ్మకం విఫలమైన యెడల విడిపించుకొనుటకు విఫలమైన మరియు సఫలీకృత కొనుగోలుదారుడు/బిడ్డర్ మిగిలిన మొత్తాన్ని కోల్పోవలసి ఉంటుంది.
10. ఇ-వేలంలో విజయవంతం కానివారికి ఫోనిక్స్‌వారు ఇ-వేలం ముగింపునకు 48 గంటలలోగా తిరిగిచెల్లించబడుతుంది.
11. కొనుగోలు చేసిన పరిశీలన యొక్క మొత్తంలో చెల్లింపు ప్రకారం, విజయవంతమైన కొనుగోలుదారుడు / వేలంపాటలో చెల్లించినదాని ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తి లేదా అలాంటి పొడిగించిన వ్యవధి యొక్క అమ్మకం నిర్ధారణ యొక్క పదిహేనవ (15) రోజుకు ముందుగా వ్రాతపూర్వకంగా అంగీకరించాలి. ఒక వేల విఫలమైతే అప్రమేయంగా, అప్పటి వరకు డిపాజిట్ చేయబడిన అన్ని మొత్తాలను కోల్పోతారు.
12. ఆస్తి లేదా మరింత సమాచారం యొక్క తనిఖీ కోసం, కాగోలరు వేలందారులు Ms గుర్లీన్ చాబ్రా/Mr. అజిత్ కెవిన్‌ను సంప్రదించవచ్చు, పైన చిరునామా వద్ద లేదా gurleen.chhabra@phoenixarc.co.in / ajit.kewin@ phoenixarc.co.n
(ఇమెయిల్) లేదా 09167930326 / 09619866780 (మొబైల్). తెలుసుకొనవచ్చు.
13. ఇది భద్రతా ఆస్తి గురించి తమను తాము పరిశీలించి, ధృవీకరించడం మరియు సంతృప్తి పరచడానికి
ఉద్దేశించిన వేలం వేయడానికి మాత్రమే బాధ్యత. వేలం యొక్క ఆస్తికి సంబంధించిన ఆస్తి శీర్షిక మరియు బిడ్ సమర్పించడానికి ముందు చట్టపరమైన బకాయిలు మరియు లక్షణాలు సహా సెక్యూర్డ్ ఎస్సెట్‌పై
ప్రభావం చూపే హక్కులు/హక్కులు/బకాయిలు తెలుసుకొనవలెను.
14. వార్తాపత్రికలలో ప్రచురించబడిన వేలం నోటీసులో పేర్కొన్న వివరాలు దిగువ పేర్కొన్న సమాచారంలో
ఉత్తమమైనవిగా పేర్కొనబడ్డాయి; ఏవైనా లోపం, అసంతృప్తి లేదా మినహాయింపుకు బాధ్యత/చట్టబద్ధతకు దిగువసంతకందారుడు వహించబడురు.
15. వేలం ఏ దశలోనైనా ఆధీకృత అధికారి బిడ్/ఆఫర్ అంగీకరించుట/తిరస్కరించుట/సవరించుట లేదా ఏవైనా కారణం లేకుండా ముందస్తు నోటీసు ఇవ్వకుండా వాయిదా వేయవచ్చు.
16. సఫలీకృత కొనుగోలుదారుడు/బిడ్డర్ చట్టబద్ధమైన రుసుము, పన్నులు, ఫీజు చెల్లించవలసిన, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైనవాటిని కలిగి ఉండవలెను. ఇది వర్తించే చట్టం ప్రకారం అతని/ఆమె అనుకూలంగా ఇచ్చిన ఆస్తిని పొందటానికి చెల్లించవలసి ఉంటుంది.
17. పేర్కొన్న అత్యుత్తమ బకాయిలకు బాధ్యత వహించే రుణగ్రహీతలు/హామీదారులు పైన పేర్కొన్న వేలంపాట విక్రయం యొక్క హోల్డింగ్ గురించి భద్రతా వడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమ నిబంధన 8 క్లాజు (6) క్రింద నోటీసును ఈ నోటీసుగా వ్యవహరిస్తారు.
18. ఏ సందర్భంలోనైనా షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం అయినా విఫలమైతే, SARFAESI చట్టం, 2002 లోని నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ద్వారా ఆధీనంలో ఉన్న ఆస్తుల అమ్మకాలను ఫోనిక్స్ హక్కు కలిగి ఉంది.

ప్రదేశం: **గుంటూరు**
తేది: **29.11.2017**

సం/- అధీకృత అధికారి
ఫోనిక్స్ ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్
ఫోనిక్స్ ట్రస్ట్ ఎఫ్‌వై 17-18